# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

(UGC - AUTONOMOUS)

## Report on
## ARMED FORCES FLAG DAY
## Organized by NSS & NCC Cells
## 7th December 2017






**Submitted by: Dr K V Raaju – NSS Programme Officer, MITS**

The Armed Forces Flag Day or the Flag Day of India is a day dedicated towards collection of funds from people of India for the welfare of the Indian Armed Forces personnel. It has been observed annually on December 7 since 1949. Over the years, it has become a tradition to commemorate this day as an honour to the soldiers, sailors and airmen of India.

On that day all the NSS volunteers and NCC cadets assembled before the admin block with a colourful banner. Dr. K. V. Raaju, NSS Program Officer delivered the opening remarks and invited Principal Dr. C. Yuvaraj to address the gathering. Principal lauded the services of armed forces who sacrificed their lives for the sake of the country. Added, 'All students should have patriotism and render their services to the country.' After that, all the cadets and volunteers went on a rally with patriotic slogans. They collected 15,000 rupees from the students and staff of MITS and the same was sent to Kendriya Sainik Board, R.K. Puram New Delhi, in the form of a DD bearing No: 419074 dated 07/12/2017.

**Paper Clips:**



### మిట్స్‌లో పతాక దినోత్సవం

**ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ :**

అంగళ్ళు సమీపంలోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు కళాశాలలో ర్యాలీ నిర్వహించి ఆర్మ్‌డ్ ఫోర్స్ ఫ్లాగ్‌ఫండ్ వసూళ్ల చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ దేశభద్రత, రక్షణ కోసం అనుక్షణం పనిచేసే సైనికులను, అమరవీరులను స్మరించుకునే దినోత్సవంగా ఈ ఫ్లాగ్‌డేని జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మిట్స్ ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సిసి విద్యార్థులు కళాశాల సిబ్బంది వద్ద రూ.15వేలు విరాళంగా సేకరించారు. ఈ కార్యక్రమంలో మిట్స్ ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కెవివి.రాజు, ఎన్‌సిసి ఆఫీసర్ నవీన్‌కుమార్, మిట్స్ ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

విరాళాలు సేకరిస్తున్న మిట్స్ విద్యార్థులు

Fri, 08 December 2017
epaper.prajasakti.com//c/24325249



### ప్రతి విద్యార్థి దేశభక్తి భావం కలిగి ఉండాలి

**మదనపల్లె, డిసెంబర్ 7 ప్రభాతవార్త :**

ప్రతి విద్యార్థి దేశభక్తి భావం కలిగి ఉండాలని మిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. గురువారం మిట్స్ కళాశాలలో సాయిదాదళాల పతాకం దినోత్స వాన్ని ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు కళాశాలలో ర్యాలీ నిర్వహించారు. దేశ భద్రత, రక్షణ కోసం అనుక్షణం పనిచేసే సైనికుల కోసం ఈరోజు ప్రతి ఒక్కరూ అమరవీరులను స్మరించుకొని ఫ్లాగ్‌డే నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు, కళాశాల సిబ్బంది రూ.15వేలను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ ఆఫీసర్ డాక్టర్ కెవి.రాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Fri, 08 December 2017
epaper.vaartha.com//c/24325375



### మిట్స్‌లో ఫ్లాగ్ డే

విరాళాలు సేకరిస్తున్న వలంటీర్లు

**కురబలకోట:** మండలంలోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ఫ్లాగ్ డే జరిగింది. ఎన్సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఆర్మ్‌డ్ ఫోర్స్ ఫ్లాగ్ ఫండ్ వసూలు చేశారు. సాయుధ దళాల అమరవీరులను స్మరించుకునే దినోత్సవంగా ఫ్లాగ్ డే నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ యువరాజ్ తెలిపారు.

సాక్షి Fri, 08 December 2017
epaper.sakshi.com//c/2432



విరాళాలు వసూలు చేస్తున్న కార్యకర్తలు

## దేశభక్తి భావాలు పెంపొందాలి

**కురబలకోట, న్యూస్‌టుడే:** ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావాలు పెంపొందాలని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్ స్పష్టం చేశారు. గురువారం సాయుధ దళాల పతాక దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ ఆధ్వర్యంలో సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని జరిపిన అనంతరం 'ఆర్మ్‌డ్ ఫోర్స్ ఫ్లాగ్ ఫండ్‌ను వసూలు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ దేశరక్షణను సైనికులు కంటికిరెప్పలా కాపాడుతున్నారన్నారు. ఎంతోమంది సైనికులు దేశం కోసం ప్రాణాలర్పించారని, వారందరినీ స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ అధికారులు డాక్టర్ కె.వి.వి. రాజు, డాక్టర్ నవీన్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## అమర వీరులైన సాయుధ దళాల కోసం రూ.15వేలు విరాళం

**కురబలకోట డిసెంబర్ 7 (ప్రభన్యూస్)**

మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సాయుధ దళాల రోజును వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌సిసి మరియు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కళాశాలలో నిర్వహించిన ఆర్మ్డ్ ఫోర్స్ ఫ్లాగ్ ఫండ్ వసూలు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. యువరాజ్ మాట్లాడుతూ దేశ భద్రత మరియు దేశ రక్షణ కోసం అనుక్షణం పనిచేసే సైనికుల కోసం ఈ రోజు ప్రతి ఒక్కరు అమర వీరులను స్మరించుకొనే దినోత్సవంగా ఈ ఫ్లాగ్ డే జరుపుకున్నారు. ప్రతి విద్యార్థి దేశభక్తి కలిగి ఉండాలని ప్రతి విద్యార్థి ఈ రోజున సాయుధ దళాల కోసం అమర వీరుల కోసం ఎంతో కొంత చేయూత అందివ్వాలని అన్నారు. ఈ సందర్భంగా మిట్స్ ఎన్‌సిసి మరియు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కళాశాల సిబ్బంది రూ. 15 వేలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.వి.వి. రాజు మాట్లాడుతూ అమరవీరుల ఋణం తీర్చుకోలేమని అన్నారు. భారతదేశ సాయుధ దళాల శక్తి దేశానికి రక్షణ కవచం అని అన్నారు.



విరాళాలు సేకరిస్తున్న ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులు

ఆంధ్రప్రభ Fri, 08 December 2017 epaper.prabhanews.com/c/24325194

## మిట్స్‌లో ఘనంగా సాయుధ దళాల పతాక దినోత్సవం

**విశాలాంధ్ర– కురబలకోట** : మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు సాయిధ దళాల పతాకం రోజును ఘనంగా ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా మిట్స్ ఎన్‌సిసి , ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కళాశాల నందు ర్యాలీ నిర్వహించి ఆర్మిడ్ ఫోర్స్ ఫ్లాగ్‌ఫండ్ వసూళ్ళు చేశారు. దేశ భద్రత, రక్షణ కోసం అనుక్షణం పనిచేసే సైనికుల కోసం ప్రతి ఒక్కరూ అమరవీరులను స్మరించుకునే దినోత్సవంగా ఈ ఫ్లాగ్‌డేని జరపాలన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి దేశభక్తి కల్గియుండాలని ఈరోజున సాయిధ దళాల కోసం అమరవీరుల కోసం ఎంతో కొంత చేయూతనందించాలని తెలిపారు. మిట్స్ ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి విద్యార్థులు కళాశాల సిబ్బంది వద్ద రూ.15వేలు విరాళంగా సేకరించారు. ఈ సందర్భంగా మిట్స్ ఎన్ఎస్ఎస్ పోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె.వి.వి.రాజు మాట్లాడుతూ అమరవీరుల రుణం తీర్చుకోలేమని అన్నారు. భారతదేశ సాయిధ దళాల శక్తి దేశానికి రక్షణ కవచంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్ర మంలో ఎన్‌సిసి ఆఫీసర్ నవీన్‌కుమార్, మిట్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశ రక్షణ కోసం పాటుపడాలి

**కురబలకోట:** దేశ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని మిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. మండలంలోని అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఈఫ్లాగ్‌డేను జరుపుకున్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికుల కోసం ఈదినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ చేసుకోవాలన్నారు. సాయిద దళాలు, అమరవీరుల కోసం రూ.15వేల విరాళాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Fri, 08 December epaper.andhrajyot